క్యాజువల్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

- ఇందిరాపార్కు వద్ద బ్యాంకుల సిబ్బంది ధర్నా
- పనిచేసే వారు ప్రశ్నించాలి : మాజీ ఎంపీ వీహెచ్
- పేదప్రజల సమస్యలు పరిష్కరించాలి : డీజీ నర్సింహారావు

మాట్లాడుతున్న డీజీ.నర్సింహారావు

నవతెలంగాణ - ముషీరాబాద్

ఎస్‌బీహెచ్, ఎస్‌బీఐలో పనిచేస్తున్న క్యాజువల్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని కోరుతూ ఆలిండియా ఆల్ బ్యాంక్స్ ఓబీసీఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీ వి.హన్మంతరావు మాట్లాడుతూ.. పనిచేసే ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. బ్యాంకులలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం త్వరలో ఢిల్లీలో ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, ఈ విషయంపై త్వరలోనే కేంద్రానికి లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ.నర్సింహారావు మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే కేవలం నల్ల ధనాన్ని తెల్ల ధనంగా మార్చుకునే అవకాశాలు కల్పించడం కాదని, పేదల అభివృద్ధిపై దృష్టిపెట్టి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులకు న్యాయం చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ నేత, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్‌పాషా మాట్లాడుతూ.. ఆర్థిక లావాదేవీలతో కూడుకున్న శాఖలలో అధికారికంగా ఎటువంటి గుర్తింపు ఇవ్వకుండా వారి శ్రమను దోచుకోవడం అన్యాయమన్నారు. ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్‌లలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులందరినీ అధికారికంగా క్రమబద్ధీకరణకు అర్హులుగా ప్రకటించాలని, కేంద్ర కార్మిక చట్టాలకు అనుగుణంగా కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జాతీయ కన్వీనర్ కస్తూరి జయ ప్రసాద్, రిటైర్డ్ ప్రొఫెసర్ పీఎల్. విశ్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, సింగరేణి కాలరీస్ జేఏసీ నాయకులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ తాత్కాలిక ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు తొలి విడత పల్స్‌పోలియో

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పల్స్‌పోలియో తొలివిడత కార్యక్రమం ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేండ్ల వయసున్న 41లక్షల మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తారు. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 29న తొలివిడత, ఏప్రిల్ 2న రెండోదశ పోలియో చుక్కలు వేయనున్నారు. మొదటి రోజు బూత్ డే కింద 24,574 కేంద్రాల్లో పోలియో చుక్కలు వేస్తారు. ఆ తర్వాత వరసగా మూడు రోజులు ఇంటింటికీ తిరిగి ఇంకా చుక్కలు వేసుకొని పిల్లలు ఎవరున్నారో గుర్తించి వారందరికీ పోలియో చుక్కలు వేయనున్నారు. తొలి రోజు కేవలం ఎంపిక చేసిన బూతుల్లోనే కాకుండా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, దేవాలయాలు, పార్కులు, ఇతర రద్దీ ప్రదేశాల్లోనూ వాక్సిన్ వేస్తారు. ఆ తర్వాత వరుసగా మూడు రోజుల పాటు డోర్ టు డోర్ తిరిగి పోలియో వాక్సిన్ వేయించుకోని చిన్నారులను గుర్తించి వారికి చుక్కల మందు వేయనున్నట్టు ఎన్‌హెచ్‌ఎం సీపీఓ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

దళిత, గిరిజనులపై కేసీఆర్ మొసలి కన్నీరు

దారి మళ్లించిన రూ.17 వేల కోట్ల సంగతేంటి? ● గత ప్రభుత్వాల కంటే ఇప్పుడే ఎక్కువ నష్టం : ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దళిత, గిరిజనుల సంక్షేమంపై ముఖ్యమంత్రి కేసీఆర్ మొసలికన్నీరు కారుస్తున్నారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం తీసుకొచ్చిన సబ్‌ప్లాన్ నిధుల్లో రూ.17 వేల కోట్లు దారిమళ్లించారని ఆరోపించారు. గత ప్రభుత్వాల కంటే టీఆర్ఎస్ హయాంలోనే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఎక్కువగా దారి మళ్లాయని చెప్పారు. సమాచార హక్కు చట్టం కింద ఈ వివరాలను రాబడుతున్నామని వివరించారు. ఆ వివరాలు వచ్చిన తర్వాత ప్రభుత్వ నిజస్వరూపాన్ని బయట పెడతామని అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఎంఆర్‌పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 నెలల పాలనలో గుర్తుకురాని ఎస్సీ, ఎస్టీలు ఈ వారంరోజుల్లోనూ సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తూ వల్లమాలిన ప్రేమ ఒలకబోస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ,ఎస్టీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి చేతులు దులుపుకోవాలనుకుంటే ఎంఆర్‌పీఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ రాజ్యాంగాన్ని గౌరవించడం లేదని చెప్పారు. 70 నుంచి 80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ రాజ్యాంగం చదవలేదా?అని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాలు 30 ఏండ్లలో సబ్‌ప్లాన్ నిధులను రూ.25 వేల కోట్లు ఏడాదికి సగటున రూ.1000 కోట్లు దారిమళ్లిస్తే, కేసీఆర్ ప్రభుత్వం రెండున్నరేండ్లలోనే రూ.17 వేల కోట్లు ఏడాదికి సగటున రూ.7 వేల కోట్లు దారిమళ్లించిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేంద్రం నుంచి ప్రత్యేక నిధినీ వారి అభివృద్ధికి కేటాయించలేదని విమర్శించారు. సబ్‌ప్లాన్‌పై విపక్షాలు అడిగిన ప్రశ్నలకు సమాధానం లేనందునే సభ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో తెచ్చిన సబ్‌ప్లాన్ చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు అడాప్టు చేసుకోకపోవడం శోచనీయమని అన్నారు. సొంత నియోజకవర్గం లోనే దళితుల భూములను లాక్కోవాలని కేసీఆర్ చూస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వాలు గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక, దుద్దెడలో దళితుల వ్యవసాయానికి, తోళ్ల పరిశ్రమకు భూమి కేటాయిస్తే ఇప్పుడు కేసీఆర్ ఆ భూమిని కలెక్టరేట్ నిర్మాణం కోసం లాక్కోవాలని చూస్తున్నారని అన్నారు. ఎవరికీ చెప్పకుండా ఆ భూములను దొంగచాటుగా పరిశీలించడం ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు రుణమాఫీ అమలుకు గడువు విధించిన ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు భూపంపిణీకి గడువు ఎందుకు విధించలేదని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని పంపిస్తామని చెప్పడం సరికాదని, కేసీఆర్ దానికి నాయకత్వం వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు రాగాటి సత్యం, తిప్పారపు లక్ష్మణ్, రుద్రవరం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీఎస్‌ఎల్‌పై రెండు నెలల్లో మహోద్యమం

బాధ్యత నుంచి తప్పించుకునే కుట్రలో ప్రభుత్వం

- కార్యాచరణ ప్రకటించకుండా గాలిమాటలు తగదు : జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరామ్

మాట్లాడుతున్న ప్రొ.కోదండరామ్

నవతెలంగాణ-బోధన్

ఎన్‌డీఎస్‌ఎల్ ఫ్యాక్టరీపై ఇందూరు జిల్లా ఎజెండాగా మరో రెండు నెలల్లో మహోద్యమం చేపడతామని జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరామ్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ ఫ్యాక్టరీ గేటు వద్ద 'నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ భవితవ్యంపై కార్మిక-కర్షక' సదస్సును ఆ ఫ్యాక్టరీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రైతుల భాగస్వామ్యంతో ఫ్యాక్టరీని నడిపిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా ఇంతవరకూ ఎటువంటి ఆలోచననూ ఎందుకు చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఓ చట్టం రూపొందించి, చెరకు రైతులతో కమిటీ వేసి ఎన్నికలు నిర్వహించడం వంటి చర్యలకు పూనుకుంటే ప్రభుత్వంపై విశ్వాసముండేదని, మాట చెప్పి నిమ్మకుండటం చెరకు రైతులను మభ్యపెట్టేడేమేనని అన్నారు. ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునేందుకు కుట్ర పన్నుతున్నట్టుగా కనిపిస్తున్నదన్నారు. ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించకుండా గాలి మాటలు చెప్పటం తగదన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష, సభాసంఘం సిఫారసులు, హైకోర్టు ఆదేశాలు, ప్రధానంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల కార్మికులు బతుకుదెరువు కోల్పోయారని, 13 నెలలుగా వేతనాలు లేక దుర్భరంగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రెండు నెలల కాలంలో జిల్లా వ్యాప్తంగా ఎన్‌డీఎస్‌ఎల్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం, ప్రభుత్వ వైఖరిపై గ్రామీణ స్థాయి వరకు విస్తృత ప్రచారం చేపడతామన్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బలమైన మహోద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. కార్మికులు, కర్షకులు, రక్షణ కమిటీతో కలిసి జేఏసీ పని చేస్తుందని, సమన్వయంతో ఉద్యమ కార్యాచరణ చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మెన్ గోపాల్‌శర్మ, కో-కన్వీనర్ డాక్టర్ సూరి, రక్షణ కమిటీ కన్వీనర్ వి.రాఘవులు, ప్రతినిధులు ఎం.గంగాధరప్ప, పి.వరదయ్య, జె.శంకర్‌గౌడ్, బి.మల్లేష్, కోట గంగారెడ్డి, ప్రీతమ్, ఇస్మాయిల్‌పటేల్, వై.సాయిబాబ, భాస్కర్, నర్సాగౌడ్, కుమారస్వామి, ఉపేందర్, రాజారాం, రవి, రైతులు, కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఫారెస్టు అధికారుల చర్యలపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

మండల పరిషత్ సమావేశం బహిష్కరణ

సమావేశాన్ని బహిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-కారేపల్లి

ఏజెన్సీలో గిరిజనులను ఫారెస్టు అధికారులు బతకనీయటం లేదని మండల పరిషత్ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జరిగిన మండల పరిషత్ సమావేశాన్ని వారు బహిష్కరించారు. ఖమ్మం జిల్లా కారేపల్లిలో మండల పరిషత్ సమావేశం ఎంపీపీ బానోతు పద్మావతి అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభంలోని చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్ మాట్లాడుతూ.. పోడు సాగుదారులపై ఫారెస్టు అధికారులు చేస్తున్న దౌర్జన్యాన్ని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఫారెస్టు అధికారులు సమావేశానికి రాకపోవటంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోతున్నాయని, పోడు భూముల్లో బోరు వేయటానికి వెళ్తే గిరిజనులను భయభ్రంతులను చేయటమే కాక బోరు వాహనాన్ని సీజ్ చేసి కార్యాలయానికి తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. కిషోర్‌కు మద్దతుగా సర్పంచ్‌లు భూక్యా సైదా, గుగులోతు సుజాత, ఎట్టి తులసి, ఎంపీటీసీలు వజ్జా రామారావు, బోడా కృష్ణవేణి, గడ్డం వెంకటేశ్వర్లు, బానోతు మట్టు, బోడ భద్రి లు ఫారెస్టు అధికారులు రాకుండా సమావేశం జరపటానికి వీలు లేదని పట్టుపట్టి సమావేశంలో అందోళన చేశారు.

ఫారెస్టు అధికారుల వేధింపులకు నిరసిస్తూ అన్ని పార్టీల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీపీ సమావేశాన్ని బహిష్కరించారు. సమావేశానికి రాని ఫారెస్టు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశానికి రాని అధికారులకు నోటీసు పంపిస్తున్నట్టు ప్రకటించి సమావేశంను ఫిబ్రవరి 3వ తేదీకి వాయి దా వేస్తున్నట్టు ఎంపీపీ పద్మావతి తెలిపారు. సమా వేశంలో తహశీల్దార్ మాలోతు మంగీలాల్, ఎంపీ డీవో అంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్వైన్‌ఫ్లూపై సీఎస్ సమీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వైన్ ఫ్లూ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి. సింగ్ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. నిమ్స్ డైరెక్టర్‌ను నోడల్ అధికారిగా నియమించి, గాంధీ ఆస్పత్రిని నోడల్ ఆస్పత్రి చేసి చికిత్సలు అందించాలని సీఎస్ ఆదేశించారు. శనివారం సచివాలయంలో స్వైన్‌ఫ్లూపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ శాఖ ముఖ్యకార్యదర్శి రాజేశ్వర్ తివారీ, నిమ్స్ డైరెక్టర్ మనోహర్, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి, డీహెచ్ లలితకుమారీ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. అనంతరం రాజేశ్వర్ తివారీ మాట్లాడుతూ స్వైన్‌ఫ్లూ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అన్ని సర్కారు దవాఖానల్లో మందులు సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు.

ఎన్నికల వ్యయం తగ్గినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం

కేంద్ర మాజీ మంత్రి పురంధేశ్వరి

మాట్లాడుతున్న పురంధేశ్వరి

నవతెలంగాణ-సిటీ బ్యూరో

ఎన్నికల వ్యయం తగ్గించినపుడే నిజమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని కేంద్రమాజీ మంత్రి, బీజేపీ జాతీయ నాయకురాలు పురంధేశ్వరీ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బద్రుకా కళాశాలలో ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో 'ఒకే జాతీయత, ఒకే ఎన్నికలు' అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన పురంధేశ్వరి మాట్లాడుతూ.. నాయకులు ఓటర్లను ప్రలోభపెట్టే దృక్పథాన్ని వీడాలన్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించినప్పటికి సద్వినియోగం కావడంలేదన్నారు. పార్లమెంటులో 33శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ అమలులో ఉన్నప్పటికి మహిళల ఆధిపత్యాన్ని భర్తలే శాసిస్తున్నారన్నారు. మహారాష్ట్ర అదనపు డీజీపీ లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. ఒకేసారి ఎన్నికల నిర్వహణ ఎంతైనా అవసరముందని అన్నారు. దేశవ్యాప్తంగా అసెంబ్లీ, పార్లమెంటుకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఏ ఎన్నికలైనా ఏప్రిల్, మే నెలల్లో నిర్వహిస్తే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు ఉండవన్నారు. ప్రస్తుత రోజుల్లో కుటుంబకలహాలు పెరిగి భార్యభర్తల మధ్య విబేధాలు ఏర్పడుతున్నాయన్నారు. జాయింట్ ఫ్యామిలీ విధానం లేకపోవడం వల్లే కలతలు నెలకొన్నాయని, విద్యావిధానం దెబ్బతిన్నదని, మతాల గొడవలు ఏర్పడడంతో పోలీసులకు పనులు పెరిగాయని తెలిపారు. ఎన్నికల కమిషన్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను అమలు చేస్తున్నప్పటికి ఎవరూ ఆచరించడంలేదన్నారు. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల వ్యయాలను తగ్గించినపుడే ఓటరు తన నిర్ణయాన్ని సజావుగా వ్యక్తం చేసే అవకాశం ఉందన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా ఉన్నపుడే మంచినాయకుడు ఎన్నికయ్యేందుకు మార్గం ఉంటుందన్నారు.

ఎన్నికల కమిషన్ మాజీ సలహాదారులు కె.జె రావు, ప్రజ్ఞాభారతి ఛైర్మెన్ డాక్టర్ టి. హనుమాన్‌చౌదరీ, అధ్యక్షులు డాక్టర్ ఎల్. రాజభాస్కర్‌రెడ్డి, శర్మ, తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములపై గిరిజనులకు హక్కు కల్పించాలి

ఎంపీ సీతారాం నాయక్

నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

దశాబ్దానికిపైగా అటవీ ప్రాంతాల్లో పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు ఆ భూములపై హక్కు కల్పించాలని ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ 1976 చట్టం ప్రకారం 2005 డిసెంబర్ 13 వరకు అటవీ ప్రాంతాల్లో పోడువ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు ఆ భూములపై హక్కు కల్పించాల్సిం దేనని చెప్పారు. 'దళితులకు మూడెకరాలు భూమి ఇస్తామని టీఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొంది. అలాగే గిరిజనులకు కూడా మూడెకరాల భూమి అందజేస్తామని హామీనిచ్చాం. ప్రస్తుతం అటవీ ప్రాంతాల్లో భూమి కొనుగోలు చేసి ఇచ్చే పరిస్థితి లేదు. కాబట్టి పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు వాటిపై హక్కు కల్పించాలి. 1976 చట్టం ప్రతిపాదికన తీసుకున్న గిరిజనులకు ఆ భూములపై హక్కు కల్పించాలి' అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్టీల అభివృద్ధికి మంత్రి చందులాల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీలో ఎంపీ సీతారాం నాయక్ కూడా చోటుకల్పించారు. ఈ నేపథ్యంలో శనివారం ఢిల్లీలోని ఆయన నివాసంలో ఎంపీ సీతారాం నాయక్ ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదిగా అభివర్ణించారు. కాగా టీఆర్ఎస్ హయాంలోనూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పడుతున్నాయి కదా అని ప్రశ్నించగా.. సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. చట్టం ప్రకారం సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పడితే బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఇక గిరిజను లకు చెందాల్సిన భూములు గిరిజనేతరులు అనుభ విస్తున్నారని, అలాంటివా రిపై పీడీయాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని అన్నారు. దళితులకు మూడెకరాల హామీపై మాట్లాడుతూ.. 'దళితులకు ప్రస్తుతం ఒక ఎకరం ఉంటే రెండు ఎకరాలు ఇవ్వాలి. ఒకవేళ భూమి ఇవ్వలేని పరిస్థితి ఉంటే డబ్బులు ఇవ్వాలి' అని చెప్పారు. ఇదే అంశం సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోనూ చర్చకు వచ్చినట్టు వివరించారు.కాగా ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. పోడు భూములపై గిరిజనులకు హక్కు లేదని ప్రస్తావించారు. తాజాగా ఆ పార్టీకి చెందిన ఎంపీ సీతారాం నాయక్ మాత్రం పోడు భూములపై గిరిజనులకు హక్కు కల్పించాలని డిమాండ్ చేయటం విశేషం.

తెలంగాణ ప్రభుత్వం
రహదారుల & భవనముల శాఖ, హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నెట్ నం.టిఎస్/హైదరాబాద్/ఇఎన్‌సి/ఎస్‌ఎస్‌డి/2017/14/1393, తేదీ: 25.01.2017.
సిటీ సివిల్ కోర్టు, పురాని హవేలీ, హైదరాబాద్ లో అరు మరుగుదొడ్లు నవీకరణ & కుందన్‌బాగ్, హైదరాబాద్ యొక్క బ్లాక్ నం.5 వద్ద ఒక కూల్చిన ప్రదేశంలో ప్రహారీగోడ నిర్మించుట కొరకు క్రింది సంతకందారునిచే టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి ఈఎంపి: రూ.6,54,129/-. డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 25.01.2017 సా.4.30గం.లు. డౌన్‌లోడ్ ముగింపు తేదీ: 03.02.2017 ఉ.11.30గం.లు. బిడ్స్ సమర్పణ కొరకు చివరి తేదీ& సమయం: 03.02.2017 మ.12.00గం.లు. బిడ్ తెరుచు తేదీ: 03.02.2017 మ.12.30గం.లు. తదుపరి వివరాల కొరకు 'ఇ-ప్రొక్యూర్‌మెంట్' మార్కెట్ ప్లేస్ వద్ద https://tender.eprocurement.gov.in వద్ద దర్శించండి.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్ & బి)
సౌత్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR No.2323/CL/ADVT/1/1/2016-17

SANKHYA INFOTECH LIMITED
CIN: L72200TG1997PLC045396, Regd Off: H. No 8-2-686/ DB/19, Mount View Enclave, Road No. 12, Banjara Hills, Hyderabad – 34, Telangana. Tel: +91-40-2355 0237, Fax: +91-40-2355 0165, Email: investors@sankhya.net
Website: www.sankhya.net
Statement of Un-audited Standalone Financial Results for The Quarter Ended And Nine Months Ended 31st December 2016
(Rs. in Lakhs except for EPS)

Particulars	Quarter ending 31-12-2016	Nine months ended 31-12-2016	Quarter ending 31-12-2015
Total income from operations (net)	3835.24	11607.93	3973.44
Net Profit / (Loss) from ordinary activities after tax	143.42	390.75	84.41
Net Profit / (Loss) for the period tax (after Extraordinary items)	143.42	390.75	84.41
Equity Share Capital	1124.52	1124.52	1124.52
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)	6698.07	6698.07	6307.03
Earnings Per Share (before extraordinary items) (of Rs. 10/- each) Basic : Diluted:	1.28	3.48	0.75
Earnings Per Share (after extraordinary items) (of Rs. 10/- each) Basic : Diluted:	1.28	3.48	0.75

The above results are an extract of detailed format of quarterly\nine month's ended financial results filed with BSE Limited as per Regulation 33 of SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015. The full format of the results is available on the website of Stock Exchange and on the website of the Company - www.sankhya.net
For Sankhya Infotech Limited
Sd/-
(N. Sridhar)
Chairman & Managing Director (DIN: 00089548)
Date: 28/01/2017
Place: Hyderabad

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రిటైల్ అసెట్స్ సెంట్రలీ ప్రాసెసింగ్ సెంటర్-2,
మేడ్ హోటల్ రోడ్, పంజాగుట్ట, హైదరాబాద్-500081.
డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనలు 13(2) క్రింద)
ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా దిగువ రుణగ్రహీత/హామీదారు బ్యాంకు నుండి వారు పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్ట్ చెందియున్నారు మరియు వారి రుణాలు నాన్ పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పీఏ)గా వర్గీకరించబడినవి. వారి వివరగా తెలిసిన చిరునామాకు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనలు 13(2) క్రింద నోటీసులు జారీచేయబడినవి, కాని వారికి చేరకుండానే వెనుదిరిగినవి మరియు క్రింద ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయబడుతున్నది.
రుణగ్రహీత పేరు: శ్రీ నాగ రమ్యశాంత్ నాడన తండ్రి శ్రీ. శ్రీనివాస రాపు నాడన, ఇ.నం.13-9-1/2/6/1, శ్రీ గణేష్ నగర్, బోరబండ, హైదరాబాద్-500018. (భాషా నం.TL (EL) 3142219324)
హామీదారు : శ్రీమతి నాడన నాగ రత్నమణి, ఇ.నం.13-9-1/2/6/1, శ్రీ గణేష్ నగర్, బోరబండ, హైదరాబాద్-18.
బాకీ మొత్తం: 06.01.2017 నాటికి రూ.12,68,997.00 (రూపాయలు పన్నెండు లక్షల అరవై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంబై ఏడు మాత్రమే) + ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, వార్జీలతో 07.01.2017 నుండి వడ్డీ మొత్తము.
ఎన్‌పిఏ తేది: 20.09.2016 డిమాండ్ నోటీసు తేది: 07.01.2017
స్థిరాస్తి వివరణ:
సబ్-రిజిస్ట్రార్, హైదరాబాద్ వారి కార్యాలయం వద్ద రిజిస్ట్రుగల పత్రం నం.2657/1984, తేది.10.05.1984 ఆధారంగా శ్రీమతి నాగ రత్నమణి భర్త శ్రీ ఎన్.మల్లయ్యకు చెందిన లక్ష్మీనరసింహా నగర్ స్కీమ్ ఏరియా, యూసుఫ్‌గూడ, హైదరాబాద్ పరిధిలో 100చ.గ.ల లేదా 83.60చ.మీ.ల విస్తీర్ణపు ఎంసిహెచ్ నం.8-3-234/66/5 కలిగిన ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: బాబర్ మహమూద్ & ఇతరుల ప్రహరీగోడ, దక్షిణం: రోడ్డు, తూర్పు: మహమూద్ అలీ యొక్క ఇల్లు, పడమర: బి.వెంకట్ రావు యొక్క ఇల్లు, ఇ.నం.8-3-234/66/4.
నోటీసు యొక్క పర్యవసాన సేవల కొరకు చర్యలు తీసుకోబడును. పై రుణగ్రహీత/హామీదారును ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపుగా బాకీపడిన మొత్తంను చెల్లించమని కోరుతున్నారు వివరం చెందినచో, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేది నుండి 60రోజుల గడువు తరువాత తదుపరి చర్యలు తీసుకోబడును.
తేది: 28.01.2017, అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

VELJAN DENISON LI